నిధుల దుర్వినియోగానికి
పాల్పడుతున్నాడని సర్పంచ్‌పై ఫిర్యాదు

కొండపాక, జూన్ 5, ప్రభాతవార్త

కుకునూరుపల్లి గ్రామ సర్పంచ్ పొల్కంపల్లి జయంతిపై పలు ఆరోపణలు చేస్తు గ్రామానికి 6వ వార్డు మెంబర్ అశని రాజు సోమవారం కలెక్టరెట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రక్కనున్న షెటర్లను కిరాయకు ఇవ్వకుండా సొంత అవసరాలకు వాడు కుంటున్నారని, తైబజారు వేలం వేయకుండా తన అనుచరులతో డబ్బులు వసులు చేయిస్తు గ్రామ పంచాయతీ ఖాతలో జమ చేయడంలేదని, ప్రభుత్వ ఫంక్షన్ హాల్‌ను గత నాలుగు సంవత్సరాల నుండి కిరాయికి ఇస్తు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయడం లేదని వాటిని తన స్వంత అవసరాలకు వాడుకుంటున్నడని, ఎలాంటి పనులు చేయకున్న సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధులను తన స్వంత అవసరాలకు వాడుకుంటున్నారని, గ్రామ పంచాయతీ అభివృద్ధికి పాటుపడకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న సర్పంచ్ జయంతిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, జూన్ 5, ప్రభాతవార్త : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించి అర్జిదారులకు న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక అన్నారు. దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధశాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

విద్యుత్ ప్రగతి వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ పాటిల్, పాల్గొన్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నిరంతరం రాష్ట్రంలో కరెంట్ ఇచ్చిన ఘనత సిఎం కేసీఆర్‌దే

ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్

దుబ్బాక, జూన్ 5, ప్రభాతవార్త: చిమ్మ చీకటిని చీలుస్తు నిరంతరం తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని మెదక్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో 4వ రోజైన సోమవారం నాడు తెలంగాణ విద్యుత్ శాఖ విజయోత్సవం పురస్కరించుకుని దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మెదక్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి కలిసి జిల్లా కలేక్టర్ ప్రశాంత్ జే పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్ ఈ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జారీ చేసిన విద్యుత్ ప్రగతి నిత్య కోతల నుండి నిరంతర వెలుగుకు ప్రస్థానం అనే పుస్తకాన్ని నాడు నేడు అనే పద్ధతిలో వినిపించారు. అనంతరం 20 నిమి షాలు నడివి గల మీడియోను వీక్షించారు. అనంతరం జిల్లా కలేక్టర్ ప్రశాంత్ జే పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ విద్యుత్ విజయోత్సవం మీ అందరి ముందు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ముఖ్యంగా 2014 కంటే ముందు జిల్లాలో కరెంట్ కోతలు ఇలా ఉన్నాయి ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎలాంటి కోతలేని నాణ్యమైన కరెంటును మన జిల్లాకు అందించాడంలో జిల్లా మంత్రి పాత్ర ఎంతగానో ఉంది అన్నారు. విద్యుత్ మీద ఆధారపడి పనిచేస్తున్న ప్రతిరంగంలో గుణాత్మకమైన మార్పు వచ్చింది ముఖ్యంగా వ్యవసాయ రంగం భూగర్భ జలం నుండి నీటిని పైకి తెస్తేనే వ్యవసాయం నిలబడుతుంది. తాగునీ టికి, పరిశ్రమలకు అందిస్తున్న విద్యుత్ తెలంగాణకు వచ్చిన తర్వాత ఏర్పాటు చేసుకున్న విద్యుత్ సబ్ స్టేషన్, ట్రాన్స్ ఫార్మర్ కోతలు లేని కరెంటు గురించి జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరు మీమీ గ్రామాల్లో ప్రజలతో చర్చలు జరుపాలి. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయమే ఆదారం, వ్యవపాయనికి కావాల్సిన నీటికి కరెంటు చాలా అవసరం అప్పట్లో రాష్ట్రంకు కరువు వచ్చినప్పుడు మొదటగా గుర్తొచ్చేది మన దుబ్బాక మండలం. రైతుల ఆత్మహత్యలు పరిస్థితి నుండి ఈ ప్రాంతం పూర్తిగా మార్పు చెందింది. ఈ సమస్యలను దూరం చేసింది నీరు, కరెంటు మాత్రమే. సాగు , తాగునీరు కి 24 గంటల నాణ్యమైన కరెంటు అందిస్తున్నం. నాణ్యమైన విత్తనాలు, పంట పండిన తర్వాత గిటుబాటు ధరతో ప్రభుత్వమే కోనుగోలు చెయ్యడం జరుగుతుంది. 100ల కోద్ది కొత్త రైస్ మిల్లులు నిర్మాణంలో ఉన్నాయి. రైతులకు ఆదాయ వనరులు పెరిగాయి. అన్ని సదుపాయలు కల్పిస్తున్న పనుల గూర్చి క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియజేసే బాద్యత మన అందరిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, దుబ్బాక ఎంపీపీ అధ్యక్షులు కొత్త పుష్పలత కిషన్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, ప్రాథమిక వ్యవపాయ సహకార సంఘము చైర్మన్ షేర్ల కైలాసం, దుబ్బాక మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, రైతు బంధు కో ఆర్డినేటర్ వంగా బాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీ లు, కౌన్సిలర్స్, డిఈ మహేష్‌కుమార్, ఏడి రాంబాబు, ఏఈ లు కనకయ్య, శ్రీకాంత్, రామాంజనేయులు, బిఆర్ఎస్ నాయ కులు, విద్యుత్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో దశాబ్ది ఉత్సవాలు..

గజ్వేల్, జూన్ 5 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమయానికి కరెంటు లేక, త్రాగడానికి, సాగుకు నీరు లేక పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టుబడి ఎల్లక రైతులు ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ ప్రగతిపై గజ్వేల్ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారని, గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో రాష్ట్రం ఏర్పడితే కరెంటు రాదు, నీళ్ళు రావు, అభివృద్ధి కుంటు పడుతుందని ఎద్దేవ చేసిన నాయకులు నేడు రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, గడా అధికారి ముత్యంరెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ యాదవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యుత్ శాఖ అధికారి

గూడు లేని నిరుపేదలకు డబుల్ ఇళ్లు


రామ్‌తీర్థంలో డబుల్ ఇండ్లలో గృహ ప్రవేశం చేస్తున్న మంత్రి హరీష్‌రావు

వనదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి,ఎమ్మెల్యే

పాపన్నపేట, జూన్ 5, ప్రభాతవార్త: గూడులేని నిరుపేద కుటుంబాలకు నయా పైసా ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలతో ఇండ్లు కట్టించి ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్లలో గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హరీష్‌రావు మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో కలిసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఇట్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అని నాడు పెద్దల సామేతను గుర్తు చేస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ పేదలకు డబుల్ ఇండ్లను కట్టించడంతో పాటు పేదల పెళ్లిలకు లక్ష రూపాయల సహకారం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రైతులను దగా చేసేందుకు బోరు కాడ మీటరు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి చేసినా తెలంగాణ రైతుల కోసం తలవంచలేదని, ఫలితంగా కేంద్రం 30వేల కోట్ల రూపాయలను ఆపేసినట్లు విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వస్తే కరెంటు, నీళ్లు, పెంచను లాంటి అన్నింటికి కష్టాలే వస్తాయని గుర్తు చేశారు. ప్రభుత్వానికి కష్టం, నష్టం వచ్చినా గింజ పోకుండా వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి (అన్ని వర్గాలకు) సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం తెలంగాణ అన్నారు. మెదక్ నియోజకవర్గంలో 100పడకల ఆసుపత్రిని నిర్మించామని, కంటి వెలుగుతో ప్రతి గ్రామంలో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, శస్త్ర చికిత్సలు అందించామని ఆనందం వ్యక్తం చేశారు. గర్భిణీల ఆరోగ్యం కోసం న్యూట్రిషన్ కిట్‌లను అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 2014కు ముందు తరువాత తెలంగాణను పరిశీలిస్తే ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన అద్భమవుతుందన్నారు. ఎన్కెంపల్లి బ్రిడ్జి, ఫార్మేషన్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని, ఫలితంగా పలు మండలాల ప్రజలకు సౌకర్యం కల్గుతుందని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. రామతీర్థం గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు.

ఏడుపాయల్లో యాగశాల ప్రారంభోత్సవం

ఏడుపాయల వనదుర్గా దేవి ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మించిన యాగశాలను మంత్రి హరీష్‌రావు మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్ రెడ్డిలతో కలిసి వేద పండితులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గణపతి హోమం, దుర్గా హోమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆయా శాఖల అధికారులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్, పార్టీ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రంగపేట శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ వెంకటరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు గడీల శ్రీనివాస్‌రెడ్డి, ఏడుపాయల ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు గురు మూర్తిగౌడ్, లింగారెడ్డి, లక్ష్మీ, ఆటోని, స్రవంతి శ్రీని వాస్, పాపన్నపేట ఎంటిసిసి సభ్యులుశ్రీనివాస్, నాయకులు రామతీర్థం బాబా గౌడ్, కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో ఇష్టారాజ్యంగా విధులు

ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం

సంగారెడ్డి బ్యూరో జూన్ 5,ప్రభాతవార్త: విద్యుత్‌శాఖలో కొందరు అధికారులతీరు వండించేవాడు తనవాడైతే సహ పంక్తిలో ఎక్కడ కూర్చున్నా పర్వాలేదు అన్న చందంగా మారిందనే ఆరోపణలున్నాయి. అధికారుల అండదండలు ఉంటే విధులకు గైర్హాజరైనా పర్వాలేదు అన్న చందంగా మారిందని ఝరాసంఘం లోని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న అధికారి ఒకరు విధులకు గైర్హాజరవుతున్నాడని ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండాల్సిన అధికారి, ప్రజలకు రైతుల కు అందుబాటులో ఉండకుండా విధులకు గైర్హాజరైన విషయాన్ని సంబంధిత అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సదరు ఉద్యోగి పనితీరుపై సంబంధిత శాఖ యూనియన్ నాయకులు కూడ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఝరాసంగం మండలంలో ఐదు మంది జూనియర్ లైన్‌మెన్‌లు, ఇద్దరు లైన్‌మెన్‌లు, ఉండగా ఇద్దరు లైన్‌ఇన్స్ పెక్టర్ పోస్టులు ఉన్నాయి. ఈ విషయమై ఝరాసంగం విద్యుత్ ఏఈ సరళను వివరణ కోరగా తాను ఇటీవలనే విధుల్లో హాజరయ్యానని అన్నారు.ఫిర్యాదుల సంగతి తన దృష్టికి రాలేదని అన్నారు. ఇద్దరు లైన్‌మెన్‌లు ఉండగా ఒకరిని డిప్యూటేషన్‌పై పంపించడం జరిగిందని అన్నారు. డిఈలక్ష్మినారాయణను వివరణ కోరగా లైన్‌ఇన్స్ పెక్టర్‌పై ఫిర్యాదు చేసిన విషయం నాదృష్టికి రాలేదని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశంతోనే భూపాల్‌రెడ్డి లైన్‌ఇన్స్ పెక్టర్‌ను డిప్యూటేషన్‌పై పంపడం జరిగిందని అన్నారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిది

సంగారెడ్డిలో విద్యార్థులు ర్యాలీ

సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న తారా కాళాశాల విద్యార్థుల దృశ్యం

సంగారెడ్డి టౌన్, జూన్ 5, ప్రభాతవార్త: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎసన రత్న ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ), ఎస్ఎస్ఎస్ యూనిట్, ఆర్థశాస్త్ర విభాగం, ఎకోక్లబ్‌ల ఆధ్వర్యంలో వితము ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ హైద్రాబాద్ సహకారంతో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సదర్భంగా విద్యార్థులు, అద్యాపకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, కళాశాల ఆవరణలో స్వచ్ భారత్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగించి ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి సంరక్షించుకుంటే పర్యావరం సమతుల్యంగా ఉంటుందని, ఫలితంగా ప్రజల ఆరోగ్యం పధిలంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, ఎకోక్లబ్ కన్వీనర్ సుగుణావతి, అధ్యాపకులు విశ్వేశ్వర శర్మ, దేవేందర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ విద్యుత్ రంగం

తెలంగాణ సాధించిన విద్యుత్ ప్రగతి పత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్‌రావు

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

మెదక్ అర్బన్, జూన్5 ప్రభాతవార్త: తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా మెదక్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ ప్రగతి కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిర, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, స్థానిక నాయకులు, విద్యుత్ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ రూపొందించిన తెలంగాణ సాధించిన విద్యుత్ ప్రగతి పత్రాన్ని మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. అనంతరం వినియోగదారులతో మాట్లాడుతూ విద్యుత్ వినియోగంపై వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఎండాకాలం వచ్చిందంటే ఇన్వర్టర్లు, జనరేటర్లు తప్ప ఏమి కనిపించేవి కావని, రైతుల కష్టం మాటల్లో చెప్పలేనిదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి కరెంట్ బిల్లులు పెంచి ముక్కు పిండి వసూలు చేసేవారన్నారు. ఆ సందర్భంలోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే తప్ప మన కష్టాలు తీరవని ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబి జెండాను ఎత్తారన్నారు. పెంచిన కరెంటు బిల్లులపై ఉద్యమిస్తే బషీర్ బాగ్ దగ్గర రైతులను కాల్చి చంపిన ప్రభుత్వాలను మనం చూశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే ఉచిత కరెంటు తప్ప పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోయే మోటార్లుగా పరిస్థితి ఉండేదని, రాత్రి కరెంట్ ఇస్తే రైతులు కరెంట్ షాక్‌లు కొట్టి, పాములు కుట్టి చనిపోయేవారన్నారు. ఇప్పుడు మోటార్లు కాలుడు లేదు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలుడు లేదు, పైరవీకారులు అసలే లేరు, లంచాలు ఇచ్చే పరిస్థితి అంతకంటే లేదు, రైతులకు కావాల్సినన్ని ట్రాన్స్‌ఫార్మర్లు తెలంగాణ రాష్ట్రంలో అందిస్తున్నామన్నారు. కరెంట్ కష్టాల వల్ల పరిశ్రమలు మూత పడేవని, కార్మికులు ఇబ్బంది పడేవారని, ఇప్పుడు పరిశ్రమలకు నాణ్యమైన 24 గంటల కరెంట్ తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు, సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. కేంద్రంలోని బీజేఎ ప్రభుత్వం కరెంట్ ప్రైవేటీకరణ చేసి కంపెనీలకు అమ్మి ఉద్యోగాలు ఊడగొడితే సంవత్సరానికి 5 వేల కోట్లు ఇస్తామన్నారని తెలిపారు. విద్యుత్ పంపిణీని బలోపేతం చేసేందుకు 39 వేల కోట్లను ముఖ్యమంత్రి కేసీఆర్ వెచ్చిం చారన్నారు. కాంగ్రెస్ పాలన వస్తే మళ్లీ అదే పాత రోజులు తిరిగి వస్తాయన్నారు. సమర్థవంతమైన నాయకుడి చేతిలో తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉందని, విద్యుత్ ఉద్యోగుల కృషి, కేసీఆర్ పట్టుదల వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామన్నారు, తెలంగాణ ఈ రోజు దేశంలోనే వెలుగుల తెలంగాణగా మారిందన్నారు. పవర్ హాలిడేలు ఇచ్చిన కాంగ్రెస్‌కు శాశ్వతంగా ప్రజలు హాలిడే ప్రకటించారని, విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్‌కు విరామం లేకుండా పవర్ ఇచ్చారన్నారు. ఈ రోజు తెలంగాణకు పరిశ్రమలు తరలి రావడం వల్ల పరిశ్ర మల్లో 20 లక్షల కొత్త ఉద్యోగాలు ఇవ్వగలిగామన్నారు. బీసీ ఉత్పత్తి కులాల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం అందించబోతుందన్నారు.

24 గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత
ముఖ్యమంత్రి కెసిఆర్‌దే

విద్యుత్ విజయోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు కోసం అనేక కష్టాలు పడ్డామని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో కరెంటు కష్టాలు పూర్తిగా తొలిగి పోయాయని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ విజయోత్సవ సభను ఇంచార్జి ఎస్ఈ మహేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకులు రాత్రి పూట కరెంటు సరఫరా చేయడంతో ఎంతో మంది రైతులు పాము, తేలు కాట్లకు, కరెంటు షాకులకు గురైన సంఘటనలు జరిగినవని గుర్తు చేశారు. నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ వందల కోట్లు వెచ్చించి వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా వ్యవసాయ రంగానికి 24 గంటలు కరెంటు ఇవ్వడం లేదని అది కేవలం తెలంగాణలోనే ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో దేశ ధాన్యాగారంగా తెలంగాణ మారిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందడంతో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందిందన్నారు. సమైక్య పాలనలో కరెంటు ఉంటే వార్త నేడు కరెంటు పోతే వార్త అన్నారు. తెలంగాణకే ఆదర్శంగా సిద్దిపేట జిల్లాతో పాటు నియోజకవర్గంలో విద్యుత్ రంగాన్ని తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉందని సోలర్ వినియోగం వైపు మొగ్గ చూపాలన్నారు. జిల్లాలో, సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి హరీష్‌రావు సహకారంతో ఎన్నో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మంత్రి హరీష్‌రావు నాయకత్వంలో జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి కలిసి కట్టుగా పని చేద్దామన్నారు. విద్యుత్ ఇంచార్జి ఎస్ఈ మహేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటీ వరకు జిల్లాలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో రూ. 4104.08 కోట్లతో విద్యుత్ సరఫరా అభివృద్ధి చేసుకున్నామన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో 220 కెవి, 132 సబ్ స్టేషన్లు జిల్లాలో ఘననీయంగా పెంచుకున్నామన్నారు. ఈహెచ్‌టీ పవర్ ట్రాన్స్ ఫార్మర్లను తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లా విద్యుత్ ప్రగతిని అయన వివరించారు. ఎంపిపిలు కూర మాణిక్యరెడ్డి, ఒగ్గు బాలక్రిష్ణ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కమలాకర్ రావు, బాల్‌రంగం తదితరులు మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంజుల, విద్యుత్ అధికారులు పాండరి నాయక్, శ్రీనివాసులు, రమేష్, కనకరాజు, హుస్సేన్, గంగాధర్, కౌన్సిలర్లు సద్ది నాగరాజురెడ్డి, నాయకం లక్ష్మన్, కలకుంట్ల మల్లికార్జున్, సాయన్నగారి సుందర్, బిఆర్ఎస్ నాయకులు వంగ తిరుమల్, సాకి అనంద్, వజీర్, అబ్దుల్ మోయిజ్, కొండం రవీందర్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అన్నిరాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శం

నర్సాపూర్, జూన్ 5, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రైతులకు నిరంతరం 24 గంటల విద్యుత్ ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణాయే నని విద్యుత్ సరఫరాలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి,లు పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో తెలంగాణా రాష్

అంతంపల్లిలో బొడ్రాయి,ధ్వజస్తంభ ప్రతిష్టాపన

చౌడపూర్ జూన్5,ప్రభాతవార్త :
మండల పరిధిలోని మరికల్ అనుబంధ గ్రామమైన అంతంపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం ముందు ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణ మోహన్ శర్మ,గ్రామ సర్పంచ్ పాండురంగయ్య,సత్త కుమార్,దీవిటి వెంకటేష్,జాంగిర్ జి.శ్రీనివాసులు,కానిస్టేబుల్ గోపాల్,రాజేష్, యాదయ్య,గ్రామస్తులు,భక్తులు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న యువకుల దృశ్యం

చౌడాపూర్ జూన్5,ప్రభాతవార్త :
మండల పరిధిలోని చౌడపూర్ అనుబంధ గ్రామం బురెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నచ్చి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.... వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్లీ బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెస్తాయని రాబోయే రోజుల్లో చేరికలు మరిన్ని ఉంటాయని అన్నారు.కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,ఎంపిపి సత్యహరిచంద్ర,బిఆర్ఎస్ నాయకులు శేరి రామ్ రెడ్డి,వైస్ ఎంపిపి రాజశేఖర్ గడ్,మఠం రాజశేఖర్,అశోక్ ,వానరాసి భీమయ్య వీరాపూర్,బురెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి నరసింహులు, యాదయ్య,వెంకటేష్,అంజయ్య,పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన రామ్మోహన్ రెడ్డి

చౌడపూర్ జూన్ 5,ప్రభాతవార్త : మండల పరిధిలోని కొత్తపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సేవ్యా నాయక్ మరణించాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి,కొత్తపల్లి తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజు నాయక్,రవి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా ఎంపి

గొడుగులను పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ధారుర్ జూన్ 5,ప్రభాతవార్త :
చేవెళ్ల ఎంపి డా.రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ధారుర్ మండల కేంద్రంలోని వీధి వ్యాపారులకు మండల నాయకులతో గొడుగులను పంపిణీ చేయించారు.ఈ సందర్భంగా వీధి వ్యాపారులు మాట్లాడుతూ...చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రాజు గుప్తా,అంజయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్ చంద్రమౌళి,మండల రైతు సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య,పార్టీ టౌన్ అధ్యక్షుడు యాత్ర గౌడ్,సుధాకర్ గౌడ్,నగేష్ గౌడ్,చెన్నయ్య,యువ నాయకులు మహేష్,శశాంక్ ,మహేష్, నరసింహులు,యాదగిరి,నాయకులు పార్టీ కార్యకర్తలు,వీధి వ్యాపారులు,తదితరులు పాల్గొన్నారు.

యువతలో రేసింగ్ ప్రతిభను వెలికి తీయటానికి ఆర్‌పిపిఎల్ కృషి : సిఎండి అఖిల్‌రెడ్డి

-లియోనియాలో జరిగిన కార్టింగ్ సూపర్ సీరిస్ ఫైనల్ పోటీలు

శామీర్‌పేట, జూన్ 5, ప్రభాతవార్త
యువకులలో రేసింగ్ ప్రతిభను వెలికి తీయటానికి ఆర్‌పిపిఎల్ కృషి చేస్తున్నట్లు ఆ సిఎండి అఖిల్‌రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలోని లియోనియాలో గల చికెన్ స్క్యూట్‌లో రేసింగ్ ప్రమోషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌పిపిఎల్) ఆధ్వర్యంలో కార్టింగ్ సూపర్ సిరీస్ ఫైనల్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగ సిఎండి అఖిల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఆరు నగరాల నుంచి ఈ పోటీల్లో యువత పాల్గొంటున్నట్లు తెలిపారు. చెన్నై, బెంగుళూరు, కేరళ, ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్ పట్టణాల్లో రేసర్లు ఈ లీగ్ వివిధ పోటీల్లో పోటీ పడటం జరిగిందన్నారు. ఆదివారం 24మంది రేసర్లకు ఫైనల్ లీగ్ నిర్వహించామన్నారు. దీనిలో ఫోర్ స్ట్రోక్ సూపర్ సిరీస్ ఛాంపియన్‌గా రిచత్ సింఘాల్ విజయం సాధించినట్లు తెలిపారు. హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్‌కు చెందిన అఖిల్‌రవీంధ్ర డ్రైవర్స్ టైటిల్ గెలుచుకోగా, గాడ్ స్పీడ్ కొచ్చి జట్టు ఛాంపియన్ షిప్ ట్రోఫీని గెలుచుకున్నట్లు తెలిపారు. ఇండియా తరపున అంతర్జాతీయ స్థాయిలో కార్టింగ్ పోటీలకు తలపడే రేసర్‌కు ఆర్‌పిపిఎల్ స్కాలర్‌షిప్ అందజేస్తుందని నిర్వాహకులు సిఎండి అఖిల్‌రెడ్డి, డైరక్టర్ ఆర్మన్ ఇబ్రహీంలు తెలిపారు.

శామీర్‌పేట సమీపంలోని లియోనియాలో కార్టింగ్ సూపర్ సీరిస్ ఫైనల్ పోటీల నిర్వాహకులు ఆర్‌పిపిఎల్ సిఎండి అఖిల్‌రెడ్డి, డైరక్టర్ ఆర్మన్ ఇబ్రహీంలు విజేతలకు బహుమతులను అందజేసి విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు...

-మూడు నెలలు అయింది ఇంకా మొదలే పెట్టలేదు
-సిద్దాంతి వద్ద మిని పై ఓవర్ కోసం కాంగ్రెస్ ఆందోళన



ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

శంషాబాద్ జూన్5,ప్రభాతవార్త :
హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై సిద్ధాంతి బస్తీ వద్ద రెండు నెలల్లో మినీ పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,ఎంపి రంజీత్ రెడ్డి హామీ ఇచ్చి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు కూడా మొదలు పెట్టలేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మభ్యపెట్టే రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారి పక్కన నిర్వహించిన ఆందోళనకు పిసిసి కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్,టిపిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ హాజరై ప్రసంగించారు.జాతీయ రహదారి విస్తర్ణంలో భాగంగా సిద్ధాంతి వద్ద పాత శంషాబాద్ గ్రామంలోనికి రాకపోకలు సాగించేందుకు వీలుగా రోడ్డు విస్తరణ చేపట్టాలని రాజకీయాలకు అతీతంగా స్థానికులు ఆందోళన చేయగా బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని రెండు నెలల్లో మినీపై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని హామి ఇచ్చి ఆందోళన విరమింప చేశారని వారు తెలిపారు.ఆందోళన విరమించి మూడు నెలలు గడుస్తున్న కనీసం ఇప్పటివరకు శంకుస్థాపన చేయలేదు.పనులు మొదలు పెట్టలేదు రోడ్డు నిర్మాణం మాత్రం ప్రజాభిస్తానికి వ్యతిరేకంగా పూర్తి చేశారని ఆరోపించారు.రోడ్డు కాంట్రాక్టర్ మెప్పు పొందడానికి ఎమ్మెల్యే ఎంపి కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆందోనల విరమించిన తర్వాత స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.తాజాగా ఈ ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి ప్రాణాలు గాలిలో కలిశాయని అయిన అధికార పార్టీ నాయకుల్లో ఎలాంటి స్పందన లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.మభ్యపెట్టి పబ్బం గడుపుకునే రాజకీయాలు మానుకో వాలని నీతి నిజాయితీతో ప్రజలకు మేలు జరిగే పనులను చేపట్టాలని వారు సూచించారు.వెంటనే మినీ బ్రిడ్జ పనులను చేపట్టాలని లేని పక్షంలో జాతీయ రహదారిని స్తంబింప చేస్తామని జ్ఞానేశ్వరి ముదిరాజ్,సంజయ్ యాదవ్,జల్లపల్లి నరేందర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరిగే నందరాజు గౌడ్,బొబ్బిలి శేఖర్ గుప్త,ప్రవీణ్ యాదవ్,దయానంద్, మహేందర్, ఇలియాస్ శంకర్ శ్రీధర్ యాదవ్ అభిషేక్ యాదవ్,శ్రీకాంత్,చంటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు అన్ని ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్6న పారిశ్రామిక ప్రగతి దినోత్సవం 7న సాగునిటి దినోత్సవం 8న ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు.సోమవారం టెలికన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల వేడుకలలో భాగంగా జూన్6న నిర్వహించే జిల్లా స్థాయి పారిశ్రామిక ప్రగతి దినోత్సవంపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంగళవారం ఉదయం 10 గంటలకు అనంతగిరిపల్లి ,బుగ్గ వద్ద గల తేజ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని వెయ్యి మందికిపైగా ప్రజలను తరలించి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా అధికారులందరూ చర్యలు చేపట్టాలన్నారు.ఇందులో ప్రజలు,ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనాలని సూచించారు.ప్రజాప్రతినిధులందరికి ఆహ్వాన పత్రాలు అందజేయాలని సూచించారు.టిఎస్ ఐ పాస్ ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులందరిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలన్నారు .కార్యక్రమానికి వచ్చిన వారందరికీ మంచి భోజనాలు ఏర్పాటు చేయాలని సూచించారు.జూన్7న నిర్వహించే సాగునీటి దినోత్సవంలో అదిక సంఖ్యలో ప్రజలను తరలించాలని అన్నారు.అన్ని నియోజకవర్గాల నుండి వెయ్యి మందికి పైగా ప్రజలను తరలించాలని సూచించారు.ప్రజా ప్రతి నిధులందరికి ఆహ్వాన పత్రాలు అందజేసి ఆహ్వానించాలని అన్నారు.స్థానిక గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.ఈ నెల 8న నిర్వహించు చెరువుల పండుగ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కార్యక్రమాలు నిర్వహించేందుకు చెరువుల వివరాలు వెంటనే అందించాలని సూచించారు.చెరువుల వద్ద కార్యక్రమం నిర్వహించడబడుతుందని మండల,గ్రామ పంచాయ తీ స్థాయిలలో ప్రజాప్రతినిధుల సహకారంతో కమిటీ లు ఏర్పాటు చేసుకొని చెరువుల పండుగకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు .చెరువుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని అలాగే మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.కార్యమ్రానికి సన్నద్ధం కావాలని అన్నారు. వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయ వంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తహ సీల్దార్లు, ఎంపిడివోలు, ఎంఈఓలు,ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

-రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం
-విద్యుత్ విజయోత్సవంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

విద్యుత్ విజయోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 6, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర సాధనలో గత పాలకులు ప్రత్యేక రాష్ట్రంలో ఏర్పడితే కారు చికట్లేనని చేసిన హేళనను వారి మాటలను తీప్పి కొట్టి 24గంటల విద్యుత్‌ను అందిస్తు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కొనియాడారు.మండల పరిధిలోని బొంగుళూర్ వద్ద కల్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా విద్యుత్ విజయోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరై మాట్లాడారు..మనిషి మనుగడకు నీరు,ఆహారం,గాలి ఎంత అవసరమో అంతకంటే ఎక్కువగా నేడు విద్యుత్ అవసరమన్నారు.తెలంగాణ ఏర్పడక ముందు నియోజకవర్గంలో 11 సబ్ స్టేషన్లు ఉంటే నేడు 33 సబ్ స్టేషన్లతో అన్ని గ్రామాల్లో విద్యుత్ కాంతులతో మెరుస్తున్నాయన్నారు.దేశంలో 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం ఏదైన ఉందంటే అది తెలంగాణేనని అన్నారు. విద్యుత్ అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని సూచించారు.విద్యుత్ అధికారులు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి కొ-అర్డినేటర్ వంగేటి లక్ష్మారెడ్డి,విద్యుత్ డిఈ యాదగిరి,ఎంపిపి కృపేష్, జెడ్పిటిసి జంగమ్మ, విద్యుత్ అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,వివిద శాఖల చైర్మెన్లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి

-రానున్న ఎన్నికల్లో చేవెళ్ల టికెట్ నాకే..
-పల్లె పల్లెకు రత్నంకు విశేష స్పందన
-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం దీమా వ్యక్తం

కుమ్మర గ్రామంలో పల్లెపల్లెకు రత్నమన్న కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

చేవెళ్ళ, జూన్ 5, ప్రభాతవార్త
సిఎం కెసిఆర్ సమయస్ఫూర్తితోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి చేందిందని, రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలంగాణ ప్రభుత్వం వస్తుందని చేవెళ్ల మాజీఎమ్మెల్యే కెఎస్ రత్నం దీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవరణ దశాబ్ది ఉత్తవాల్లో భాగంగా సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించేందుకు పల్లె పల్లెకు రత్నమన్న కార్యక్రమంలో బాగంగా సొమవారం కేసారం,రావులపల్లి, మల్కాపూర్,కుమ్మర గ్రామాలల్లో పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిన పలురిస్తూ ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు పల్లే పల్లేకు రత్నమన్న కార్యక్రమానికి విశేష స్పందన లబిస్తుంది. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఏమ్మేల్యే కెఎస్ రత్నం మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. తెలంగాణలో పేదరిక నిర్మూళనకు పాటుపడుతున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మపథం పలుకుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాదించి సిఎంగా కెసిఆర్ మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తారని, చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించేందుకు గ్రామాలల్లో పర్యటనలు చేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల టికెట్‌ను నాకే ఇస్తారని, సిఎం కెసిఆర్ గ్రామాలల్లో తిరుగాలని సూచించారన్నారు. రానున్న ఎన్నికల్లో చేవెళ్ల అసేంబ్లీ టికెట్‌ను తననే వరిస్తుందన్నారు. తెలంగాణలో సాగునీరు,తాగునీరు అందించిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. సమస్యలను పరిష్కరించడంతో పాటు మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని 9 సంవత్సరాలల్లో తెలంగాణలో సిఎం కెసిఆర్ చేసిన చూపించారన్నారు. గ్రామాలల్లో ప్రజలు తెలంగాణ ప్రభుత్వంకు బ్రహ్మరథం పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రావుపల్లి మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య,కుమ్మెర మాజీ సర్పంచ్ పాండు, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా,నాయకులు మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్ 5, ప్రభాతవార్త ఃఃః

మాట్లాడుతున్న శాసనసభ్యులు సతీష్‌కుమార్

విద్యుత్ ఉత్పత్తిలో దేశానికే ఆదర్శం తెలంగాణ

ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్, జూన్ 5ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హుస్నాబాద్ శుభం గార్డెన్‌లో విద్యుత్ శాఖ సంబరాలు నిర్వహించింది. సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సిఎం కెసిఆర్ దూరదృష్టితో పాటు కృషి పట్టుదలతో ఇది సాధ్యమైందని చెప్పారు. రైతులతోపాటు ఎస్‌సి, ఎస్టీ వినియోగదారులు, చిరు వ్యాపారులు, లాండ్రీ దుకాణాలకు విద్యుత్‌ను అందించి వారి కుటుంబాల్లో ఆనందం చూస్తోందని తెలిపారు. స్పిన్నింగ్ మిల్లులతో పాటు పౌల్ట్రీ ఫాంలకు సబ్సిడీలను అందించడం జరుగతుందన్నారు. నూతనంగా నాలుగువేల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నిర్మించడం జరిగందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో నాణ్యమైన సేవలందిస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ అర్బన్ జడ్పీ చైర్మన్ మారంపల్లి సుధీర్‌కుమార్, సిద్దిపేట జిల్లా వైస్ చైర్మన్ రాయి రెడ్డి రాజారెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, హుస్నాబాద్ విద్యుత్ శాఖ ఏడిఈ ఆరె దుర్గాశ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన బిజెపి నేతలు

అంగన్‌వాడీ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు దీపిక తదితరులు

హుస్నాబాద్, జూన్ 5, ప్రభాతవార్త : దేశంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ నిధులను కేటాయించిన సందర్భంగా సోమవారం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కాదాసు దీపిక ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని రెడ్డికాలనీ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు.ార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలు లక్కిరెడ్డి తరుమల, బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, కందుకూరి సతీష్, జి.రాంప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి లకావత్ శారద, అంగన్‌వాడి కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

దుద్దెడ పాఠశాలను సందర్శించిన డైరెక్టర్ సోమిరెడ్డి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్

కొండపాక, జూన్ 5, ప్రభాతవార్త : సోమవారం సిద్దిపేట జిల్లా అబ్జర్వర్, ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డి దుద్దెడలోని ఉన్నత పాఠశాలను సందర్శించి బడిబాట కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనియమన్నారు. ఇదే విధంగా భవిష్యత్‌లోనూ కొనసాగించి పాఠశాల అభివృద్ధికి పాటుపడలన్నారు. ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

మాట్లాడుతున్న జయరాజ్

గజ్వేల్ టౌన్, జూన్ 5, ప్రభాతవార్త : పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.జయరాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఇంట్లోని చెత్త చెదారాన్ని రోడ్లపై వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. మైక్రో బయాలజీ అధ్యాపకులు రమణరెడ్డి మాట్లాడుతూ డిస్పోజబుల్ గ్లాసులు, పేపర్ ప్లేట్స్, ప్లాస్టిక్ చెత్తి చెదారం రోడ్లపై వేయడం వలన పర్యావరణానికి ముప్పుకలిగే అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోనే కరగని వస్తువు ప్లాస్టిక్ అన్నారు. కార్యక్రమంలో సరోజన, సుమలత, శ్రీధర్, సందీప్, రాజేందర్, సిరాజ్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

చిన్నశంకరంపేట, జూన్ 5, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కావేరి పరిశ్రమ సీఈవో అనిల్ కుమార్ సక్సెనా అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మండల పరిధి ఖాజాపూర్ గ్రామ శివారులోగల కావేరి ఐరన్ అండ్ స్టీల్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ వద్ద పర్యావరణ మేనేజర్ రంగు పరమేశ్వర్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. 15 రోజులుగా మెదక్, నర్సాపూర్ బస్టాండ్‌తోపాటు దాదాపుగా 850 బస్సుల్లో ప్రయాణించిన వారికి ప్లాస్టిక్ వ్యర్థాలను వాడటం వల్ల వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. పరిశ్రమ చుట్టుపక్కల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల ఎన్నో రకాల అనర్థాలు చోటు చేసుకుంటాయని, ప్రజారోగ్యం దెబ్బతింటుందన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్‌ను అరికట్టాలన్నారు.పర్యావరణ సమతుల్యం కోసం మొక్కలను నాటాలని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని కాపాడటం కూడ మన భాద్యత అని అన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ మెనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాల గురించి, పర్యావరణం గురించి ర్యాలి నిర్వహించారు.మండల పరిధిలోని ఆయా పరిశ్రమల వద్ద మొక్కలను నాటారు.

కావేరి పరిశ్రమ వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

జిల్లాలో 3వ రోజుకు చేరిన రేషన్ డీలర్ల సమ్మె

మూతపడిన రేషన్ దుకాణాలు.. బియ్యం కోసం పేదల చక్కర్లు..డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించమంటున్న డీలర్లు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం చెల్లించడంతోపాటు కమీషన్ పెంచాలని తదితర డిమాండ్ల సాధనకై రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు జిల్లాలోని రేషన్ డీలర్లు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. గత నెల 22న పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ రేషన్ డీలర్లతో జరిపిన చర్చలో ఎలాంటి ప్రయోజనకరమైన హామీలు రాకపోవడంతో ఈనెల 3 నుంచి రేషన్ డీలర్లు సమ్మెకు దిగారు. జిల్లాలో డీలర్లు సమ్మె బాటపట్టడంతో పేదలకు ఈనెలలో బియ్యం సకాలంలో అందడం కష్టంగానే మారనుంది. జిల్లాలోని 26 మండలాలలో 684 రేషన్ దుకాణాలకు గానూ 684 మంది డీలర్లు ఉన్నారు. ప్రతి నెల రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 87 వేల 841 రేషన్ కార్డులకుగానూ 69 వేల 225 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తున్నారు.

మూసి ఉంచిన రేషన్ షాపు

ఈ క్రమంలో రాష్ట్ర కమిటీ జెఎసి పిలుపు మేరకు జిల్లాలోని రేషన్ డీలర్లు సమ్మెకు దిగడంతో రేషన్ షాపులు మూతపడ్డాయి. ప్రతి నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ మధ్యలో పేద వినియోగదారులకు రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేస్తుంటారు. ప్రస్తుతం డీలర్లు సమ్మెకు దిగడంతో రేషన్ దుకాణాలు మూసి ఉంచడంతో వినియోగదారులు బియ్యం కోసం దుకాణాల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. రేషన్ బియ్యంఇస్తారా లేదా అని వినియోగదారులు ఎదురు చూస్తున్నారు. ఇదిలాఉండగా రేషన్ డీలర్లు మాత్రం తక్కువ కమీషన్లతో బతకలేక వదిలి వెళ్ల లేక అధిక వడ్డీలకు రేషన్ షాపులు నడుపుతున్నామని వాపోతున్నారు. రేషన్‌డీలర్లకు గౌరవ వేతనం తోపాటు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరి ంచాలని ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తదితర డిమాండ్లలతో డీలర్లు సమ్మెకు దిగారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తి లేదని డీలర్లు స్పష్టం చేస్తున్నారు. ఏదిఏమైనా ఈనెల రేషన్ బియ్యం వినియోగదారులకు అందించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూద్దాం మరి.!

5కె రన్ పోటీలు ప్రారంభిస్తున్న సిఐ మున్నూరు కృష్ణ

జీవితంలో గెలుపు ఓటములు సహజం : సిఐ

దుబ్బాక, జూన్ 5 ప్రభాతవార్త : జీవితంలో గెలుపు ఓటములు సహజమని వాటిని తట్టుకొని నిలబడగలిగినవారే ఉన్నత స్థాయికి ఎదుగుతారని సిఐ మున్నూరు కృష్ణ అన్నారు. రన్ ఫర్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం దుబ్బాక పట్టణం నుండి చికోడ్ వరకు 5కె రన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చికోడ్ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ జండా ఊపి పోటీలను ప్రారంభిచారు. ఈ పోటీలో సుమారు 200 మంది యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ, సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మనిషికి మానసిక దృఢత్వంతో పాటు శారీరక దృఢత్వం అవసరమన్నారు. రన్నింగ్ పోటీలో మొదటి స్థానంలో శ్రీనివాస్, రెండవ స్థానంలో భాస్కర్ నిలిచారు. విజేతలకు సిఐ కృష్ణ, సర్పంచ్ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, సిద్దిపేట జిల్లా రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురెడ్డి చేతుల మీదుగా మెడల్స్ అందిచారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు రాజు, పరంధాములు, కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, బిఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, పీఈటిలో దేవరాజు, రవి, శ్రీనివాస్, భాను, చికోడ్ గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో 5కె రన్

5కె రన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, జూన్ 5, ప్రభాతవార్త: ఎస్ఐ చంద్రమోహన్ అధ్వర్యంలో సోమవారం ఉదయం 5కె రన్ నిర్వహించారు.మండల కేంద్రంలోని పోలీసు బొమ్మ చౌరస్తా నుంచి కిష్టంపేట గ్రామం వరకు 5కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించడానికి వాకింగ్, రన్నింగ్, యోగ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. 5కె రన్‌లో మండల పరిధిలోని అయా గ్రామాల నుంచి యువతి, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువతి, యువకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అక్కన్నపేట, జూన్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని నందారం గ్రామానికి చెందిన 1995-96 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి స్నేహితులు ఇటీవల మరణించిన కర్ర చంద్రారెడ్డి కుటుంబానికి మృతి చెందడంతో అతని కుటుంబానికి మిత్రబృందం ఆర్థికసాయమందించి ఆదుకుంది. మాలోని తోటి మిత్రులకు ఎవరికి ఆపద వచ్చినా తాము అండగా నిలుస్తామని స్నేహితుల బృందం ప్రకటించింది.

రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యుత్ సరఫరా

బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోదావరి

రామచంద్రాపురం, జూన్ 5, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలో విద్యుత్ చార్జీలు అనేకమార్లు పెంచి ప్రజల నడ్డీ విరిచేలా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి మండిపడ్డారు. సోమవారం రామచంద్రాపురంలో ఆమె పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ఏసిడి చార్జీలను అధికంగా వసూలు చేసి ప్రజలపై అధిక భారం మోపారని విచారం వ్యక్తం చేశారు. రైతులకు రౌండ్ ద క్లాక్‌గా విద్యుత్ సరఫరా చేయడం లేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా డ్యాములు నిర్మించి విద్యుత్ ఉత్పాదన చేసింది లేదని విచారం వ్యక్తం చేశారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ల ఏర్పాటులకు రాయితీ లేకపోవడంతో కర్మాగారాలు అధికంగా ఏర్పాటు చేయలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి లేక పెడదారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు కటికే శ్రీను నవీన్‌రెడ్డి, వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శిల్ప, అమృత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోదావరి అంజిరెడ్డి

రెండు ద్విచక్రవాహనాలు ఢీ - ఒకరికి తీవ్ర గాయాలు

చిన్నశంకరంపేట, జూన్ 5,ప్రభాతవార్త: రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధి సంగాయపల్లి వద్ద సోమవారరం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మిర్జాపల్లి గ్రామానికి చెందిన రామక్రిష్ణగౌడ్ గవ్వలపల్లి నుండి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై కుటుంబసభ్యులతో కలిసి వెళ్తున్నాడు. అదే సమయంలో మడూర్ నుండి గవ్వలపల్లి వైపు గూడూరి బాబు తన ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టాడు. ప్రమాదంలో రామక్రిష్ణాగౌడ్ కాలు విరగి తీవ్ర గాయాలపాలుకాగా స్థానికులు మెదక్‌లోని ఆసుపత్రికి తరలించారు.

మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

సిద్దిపేట రూరల్, జూన్ 5, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణలో అందరూ తమ వంతు పాత్ర నిర్వహించాలని పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. మేరీ లైఫ్.. మేరా స్వచ్ఛ షేహర్ కార్యక్రమంలో భాగంగా రీయూజ్, రెడ్యూజ్, రీసైకిల్(ఆర్ఆర్ఆర్)లో భాగంగా ప్రపంచ పర్యావరణదినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట మున్సిపల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఐటీసీఎన్, బేసిల్ ఫౌండేషన్, డిఎక్స్ఎన్, అర్చ్‌ఫార్మా కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో బిజెఆర్ చౌరస్తా వద్ద చేపట్టిన ర్యాలీని మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విపంచి కళా నిలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత భూగోళాన్ని ప్రభావితం చేస్తున్న ప్రధాన సమస్య ప్లాస్టిక్ వినియోగమన్నారు. ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించి జూట్ బ్యాగ్‌లను, బట్ట సంచులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపాడాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్‌చైర్మన్ కనకరాజు కాలుష్య నియంత్రణ మండలిసభ్యులు రవీందర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ కరపత్రాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాక్రిష్ణశర్మ సోమవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు వర్షాలు కురిసేందుకు తోడ్పడతాయన్నారు. హరిత హారంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటుతుందన్నారు. కార్యక్రమం లో క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగ శ్రీనివాస్, ముక్క రమేష్, కార్యవర్గ సభ్యులు రేకులపల్లి లింగారెడ్డి, నందిని భగవాన్‌రెడ్డి, శ్రీకాంత్, కొడిత్యాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్ రోజాశర్మ

జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన మంత్రి

కొల్చారం, జూన్ 5 ప్రభాతవార్త: జర్నలిస్టుల రెండు దశాబ్దాల పోరాటానికి ఫలితం..తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో తీరింది.. కలం కార్మికుల చిరకాల స్వప్నం నెరవేరింది. తల దాచుకోవడానికి ప్రభుత్వం నీడనిచ్చిందని కొల్చారం ప్రెస్‌క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాశం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పోరాటానికి ఫలితం దక్కింది. అడుగడున ఎన్నో అవరోధాలు.. అడ్డంకులు, సకల్పం కోసం మాట తప్పక.. మడమ తిప్పక అధ్యక్షులు కాశం శ్రీనివాస్ పోరాట పటిమా..జర్నలిస్టులంతా ఏకమైన అడుగుల్లో అడుగులు వేస్తూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి మంత్రి హరీష్‌రావు, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేక కృషితో జర్నలిస్టుల కలసాకారమైంది. కొల్చారం జర్నలిస్టుల ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఏడుపాయాల్లోని హరిత రెస్టారంట్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి హరీష్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

పట్టా సర్టిఫికెట్లతో జర్నలిస్టుల కుటుంబాలు

ఈ సందర్భంగా మండలం లోని అర్హులైన 19 మంది జర్నలిస్టులకు వారు ఇంటి పట్టాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జర్న లిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో సాయిరాం, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, ఉప తహశీల్దార్ కిషోర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్, సర్పంచులు ఉమా రాజాగౌడ్, మాధవి శ్రీశైలం, ఏడుపాయల దేవస్థానం డైరెక్టర్లు కొమ్ముల యాదాగౌడ్, బాగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాశం శ్రీనివాస్, కొల్చారం ఉప సర్పంచి చెన్నయ్య, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డిలు పాల్గొన్నారు.

ఇన్‌స్టాలో ప్రేమ..దేవాలయంలో పెళ్లి

హుస్నాబాద్, జూన్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని కూచనపల్లి గ్రామానికి చెందిన నిమ్మకంటి దీపక్ రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన యాదగిరి కూతురు భార్గవి కొన్ని రోజులుగా ప్రేమించుకుంటున్నారు. సామాజిక మాధ్యమైన ఇన్‌స్టాగ్రామ్‌లో వీరి ప్రేమ మొదలైంది. కాగా సోమవారం ఉదయం భార్గవి, దీపక్ సిద్దిపేటలోని దేవాలయంలో వివాహం చేసుకున్నారు. అనంతరం వారు కుటుంబ సభ్యుల నుంచి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తగా రక్షణకోసం హుస్నాబాద్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు అబ్బాయి తల్లిదండ్రులను పిలిపించి ఒప్పించి ఇంటికి పంపించారు. ఇక అమ్మాయి భార్గవి తండ్రికి సమాచారం అందించగా తమకు సంబంధం లేదని సమాధానం చెప్పినట్లు హుస్నాబాద్ పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కొండపాక, జూన్ 5, ప్రభాతవార్త : ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంద మణెమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పిటిసి అనంతుల అశ్విణి ప్రశాంత్ ఆమె అంత్యక్రియల నిమిత్తం రూ॥ 10 వేలను పంపించగా ఆ డబ్బులను ఎంపిటిసి పెద్ద సాయిగారి యాదగిరి అంజలికి అందజేసారు. గతంలో తండ్రి మృతి ఈ రోజు తల్లి మృతి చెందడంతో అనాథగా మారిన వారి కుతూరు మంద అంజలి పైచదువులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాటెల్లి యాదమ్మ, ఎంపిటిసి యాదగిరి అనాథ కుటుంబానికి అండగా నిలిచినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలసదనంలో పిల్లలకు స్టీల్‌వాటర్ బాటిల్స్ పంపిణీ

సిద్దిపేట రూరల్, జూన్ 5, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని బాలసదనంలో సోమవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రామవరం రవీందర్‌రెడ్డి నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్వర్యంలో పిల్లలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అనేక అరోగ్య సమస్యలు వస్తాయన్నారు. మంత్రి హరీష్‌రావు స్ఫూర్తితో ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా పిల్లలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో బూర విజయ, లక్కిరెడ్డి అనితరెడ్డి, రామోజుల నిర్మల, పొన్నమల్ల సువర్ణ, కదుర్ల తార, షాకిరా, సింధు, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

పాముల రక్షణే ధ్యేయంగా యువకుడి ముందడుగు

బెజ్జంకి, జూన్ 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు శేఖర్ మాత్రం ఒడుపుగా పామును పట్టుకొని సురక్షిత ప్రాంతాల్లో వదిలేస్తూ వాటి ప్రాణాలను కాపాడుతున్నారు. ఇప్పటికే మండల పరిసర ప్రాంతాల్లో ఎవరింట్లోనైనా పాము ఉందని కబురు వస్తే నిమిషాల వ్యవధిలోనే వెళ్లి పాములను పట్టేస్తాడు. ఇప్పటివరకు కొన్ని వందల పాములను రక్షించి అరణ్యంలో వదిలిపెడతాడు తప్ప ఎవరినుంచి ఒక్క రూపాయి తీసుకోడు. గతంలో జనావాసాల్లోకి వచ్చిన కృష్ణజింకను కుక్కలు తరముతుంటే వాటిని నుంచి తప్పించుకోబోయి గ్రామంలో గల చెరువులో దూకిన జింకను కాపాడి అటవీశాఖ అధికారులకు అప్పగించి వారి ప్రశంసలను పొందాడు.వృత్తిరీత్యా డ్రైవర్‌గా జీవనం వెల్లదీస్తున్న శేఖర్ అందుబాటులో ఉంటే పాములను రక్షిస్తూ పర్యావరణానికి ఎంతో మేలుచేస్తున్నాడని పాముల నుంచి రక్షించబడ్డ ఎంతో మంది శేఖర్‌ను అభినందిస్తున్నారు. మండల పరిధిలోని జనావాసాల్లో ఎక్కడైనా పాములు కనబడితే 9030702092కు సమాచారం అందిం చాలని చంపొద్దని శేఖర్ తెలిపారు.

అసత్య ఆరోపణలు చేసిన సంపత్‌కుమార్ విధుల నుంచి తొలగింపు

కొండపాక, జూన్ 5, ప్రభాతవార్త : వైస్ ఎంపిపి దేవి రవీందర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన దత్తసాయి కన్‌స్ట్రక్షన్ కంపెనీ మేనేజర్ సంపత్ కుమార్‌ను విధుల నుండి తొలగించినట్లు సోమవారం కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు...మల్లన్నసాగర్ తపాస్‌పల్లి కాలువ నిర్మాణ పనులు, భూమి కొనుగోలు విషయంలో దత్తసాయి కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ సంపత్‌కుమార్ కాలువ విషయంలో దేవి రవీందర్, విరుపాక రమేష్‌రెడ్డిలకు ఆర్థికంగా మేలుచేసినని నిరాధర ఆరోపణలు, అభియోగాలు, అసత్యప్రచారం చేయడంతో గత నెల 31న కుకునూరుపల్లి పోలీసుస్టేషన్‌లో దేవి రవీందర్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈవిషయం ఈ నెల 1న దిన పత్రికల్లో వార్తలు ప్రచురితంకాగా విషయం తెలుసుకున్న దత్తసాయి కన్‌ట్రాక్షన్ యాజమన్యం విచారణ చేసి మేనేజర్ సంపత్‌కుమార్ తప్పుడు అభియోగాలు, అసత్యాలు ప్రచారం చేసాడని తెలుసుకొని విధుల నుండి తప్పించి కంపెని తరపున దేవి రవీందర్‌కు క్షమాపణలు చెప్పినట

మేదపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్, గ్రామస్థులు దృశ్యం

మేదపల్లిలో పర్యావరణ దినోత్సవం

ఝరాసంగం, జూన్ 5, ప్రభాతవార్త: మండలంలోని మేదపల్లి గ్రామంలో సోమవారం పర్యావరణ దినోత్సవాన్ని గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం వద్ద గ్రామ సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, వార్డు సభ్యులు పర్యావరణంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త మహాన్తమ్మ, ఆయా భాగమ్మ, గ్రామస్థులు వెంకటేష్, మల్లన్న, మునీర్ పటేల్, నాగన్న, శివ, గోపాల్, రవి, అనంతి, శివరాం తదితరులు పాల్గొని ప్లాస్టిక్ భూతాన్ని తరమేస్తాం అంటూ నినాదాలు చేయడమే కాకుండా మొక్కలను నాటారు. తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని గ్రామస్థులు పేర్కొన్నారు.

న్యాల్‌కల్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

మండల పరిషత్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారుల దృశ్యం

న్యాల్‌కల్, జూన్ 5, ప్రభాతవార్త: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయం ముందు ఆయా శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పర్యావరణ సమతుల్యానికి తమ వంతు సహకారం అందిస్తామని, తోటి వారికి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపిఓ సురేష్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామి అధికారులు పాల్గొన్నారు.

కంగ్టిలో కొనసాగుతున్న బడి బాట

కంగ్టిలో బడిబాట నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు పాయత్ అలీ, ఉపాధ్యాయుల దృశ్యం

కంగ్టి, జూన్ 5, ప్రభాతవార్త: బడిఈడు కల్గిన ప్రతి విద్యార్థి బడికి చేరుకుని విద్యను అందుకునేలా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవాం మండల కేంద్రమైన కంగ్టిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయత్ అలీ, ఉపాధ్యాయులు వెంకట్, సంతోష్, మచ్చేందర్, అనితలు ఇంటింటికి చేరుకుని బడికి దూరంగా ఉన్న చిన్నారుల వివరాలను తెలుసుకుని ఆ కుటుంబ సభ్యులకు విద్యపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటే కలిగే ప్రయోజనాలపై తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ఆర్జించే విద్యార్థులకు ప్రభుతనం అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. సోమవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో గ్రామానికి చెందిన 8 మంది విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు ధరఖాస్తు చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయత్ అలీ పేర్కొన్నారు.

గీతంలో పీఎఫ్ఎంఏపై వర్క్‌షాపు

పటాన్‌చెరువు, జూన్ 5, ప్రభాతవార్త:

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 19-21 తేదీలలో 'ఫిజిక్స్ ఆఫ్ ఫ్లూయిడ్స్ అండ్ అప్లికేషన్స్' (పీఎఫ్ఎంఏ)పై మూడు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్ కె.మారుతీప్రసాద్, డాక్టర్ మహతర్ రెజాలు సోమవారం సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. ఫ్లూయిడ్ డైనమిక్స్‌లోని ప్రాథమిక మోడలింగ్ అంశాలు, కనిపించే నాన్‌లీనియర్ డిఫరెన్షియల్ ఈక్వేషన్‌లను పరిష్కరించడానికి పెర్‌టర్బేషన్ మెథడ్స్, డిఫరెన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మెథడ్, ఎఫ్‌డిఎం, ఎఫ్‌వీఎం వంటి విశ్లేషణాత్మక, సంఖ్యా వర్క్‌లను పాల్గొనే వారికి పరిచయం చేయడం ఈ వర్క్‌షాపు (పార్ట్-4) ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనేవారి పరిశోధనా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపకరిస్తుందని, అయితే పరిమిత సంఖ్యలోనే పాల్గొనడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు, వివరాలను ముందుగా తెలియజేయాలని, వారు రెండు విధాలుగా- ఆసక్తి ఉన్న సమస్యలపై ప్రెజెంటేషన్‌ను తీసుకురావడం, లేదా అప్పటికప్పుడు సమస్యను ఎంచుకొని ప్రదర్శనను సిద్ధం చేయడంగా వారు వివరించారు. ఇందులో పాల్గొనాలనే అసక్తి ఉన్నవారు ఇతరత్రా వివరాల కోసం డాక్టర్ జె.విజయశేఖర్ (9700668875)ను సంప్రదించాలని సూచించారు.

మనఊరు-మనబడి పనులపై ఈఈ ఆగ్రహం

పాఠశాల పనులను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ఈఈ, డీఈ

హత్నూర, జూన్ 2, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన హత్నూరలో మన ఊరు- మన బడి పథకం ద్వారా చేపడుతున్న పనుల తీరుపట్ల పంచాయతీరాజ్ ఈఈ జగదీశ్వర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం డిఈ సురేష్‌కుమార్, ఏఈలతో కలిసి ప్రభు త్వ బాలికల పాఠశాల పనులను పరిశీలించారు. అక్కడ చేస్తున్న పనుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజెయిన్ ప్రకారం స్లాబ్ స్టీల్‌ను కట్టడం లేదని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా వేయని స్టీల్‌ను తొలగించి డిజెయిన్ ప్రకారం స్టీల్‌ను అమర్చాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. డిజెయిన్ ప్రకారం స్టీల్‌ను అమర్చిన తరువాతనే స్లాబ్ వేయడానికి అనుమతించాలని డీఈ సురేష్‌కుమార్‌కు సూచించారు. రూ.85 లక్షలతో చేపడుతున్న పాఠశాల భవనం పనులను నిబంధనలకు అనుగుణంగా లేకపోవడం పట్ల ఈఈ జగదీశ్వర్ అసంపూర్తి వ్యక్తం చేశారు. ఈఈ వెంట డిఈ సురేష్‌కుమార్, ఏఈ సచిందర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ తదితరులున్నారు.

నాణ్యమైన డయాగ్నోస్టిక్స్‌సేవలను అందుబాటులో ఉంచడమే లక్ష్యం

నాణ్యమైన డయాగ్నోస్టిక్స్ సేవలను సరసమైన ధరలలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచడమేలుపిన్ నాణ్యమైన డయాగ్నోస్టిక్స్ లక్ష్యమని సిఈఓ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. బందరు రోడ్డులోని గేట్‌వేలో జరిగిన విలేకరుల సమావేశంలో అంతర్జాతీయంగా ఫార్మా అగ్రగా మిలుపిన్ లిమిటెడ్‌శాటిలైట్ ల్యాబొరేటరీని ప్రారంభించినట్లు సీఈఓ రవికుమార్ వెల్లడించారు.

జ్యోతి ప్రజ్వలన చేసి విద్యుత్ ప్రగతి వేడుకలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేమాణిక్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

తెలంగాణ విద్యుత్ రంగం దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త: విద్యుత్ రంగంలో తెలంగాణ భారత దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ విద్యుత్ విజయోత్సవం కార్యక్రమాన్ని పట్టణ శివారులోని పివిఆర్ గార్డెన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరరైన ఎమ్మెల్యే మాణిక్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ రైతులకు రౌండ్ ద క్లాక్‌గా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమా కాంత్ పాటిల్, మాజీ ఆత్మకమిటి చైర్మన్ రామకృష్ణరెడ్డిడ, మాజీ ఎంపిపి విజయ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, మురళికృష్ణ గౌడ్, న్యాల్‌కల్ ఎంపిపి ఉపాధ్యక్షులు గౌసోద్దిన్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, మాజీ జడ్పీటిసి సభ్యులు మాణె మ్మ, ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచ్చందర్ దాసరి, సర్పం చ్‌ల ఫోరం అధ్య క్షులు బంగారి సురేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోమియోద్దిన్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, మాజీ కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, పాండురంగారెడ్డి, వైజనాథ్, నారాయణ యాదవ్, నర్సింహారెడ్డి, విజేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాములు నేత, మోతిరాం, అబ్దుల్లా, జహాంగీర్, రంగ అరుణ్ కుమార్, ఇజ్రాయిల్ బాబి, రత్నం, అడిషనల్ డిఆర్‌డిఓ జగదీష్, డివిజనల్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, డిఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగంలో గుణాత్మక మార్పులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరువు, జూన్ 5, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడుతుందంటూ రాష్ట్ర విభజన సమయంలో పలు పార్టీల నాయకులు చేసిన విమర్శలను తిప్పికొడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పదవీకాలంలో తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిపారని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం పటాన్‌చెరువు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మూడు వారాల పాటు వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని ప్రజలకు సమావేశాలు, సభల ద్వారా వివరించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ దూర దృష్టితో విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు సాధించాయని ఆనందం వ్యక్తం చేశారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్‌చెరువు నియోజకవర్గంలో గత పాలకుల నిర్లక్ష్యంతో తీవ్రమైన విద్యుత్ కోతల మూలంగా పారిశ్రామిక రంగం తీవ్ర ఇబ్బందులకు గురైందన్నారు. పరిశ్రమలపై ఆధారపడ్డ కార్మికులు నెలలో 20 రోజులు మాత్రమే విధులు నిర్వర్తిస్తూ అరకొర జీతాలతో నరకయాతన అనుభవించారని తెలిపారు. నేడు ప్రతి పరిశ్రమకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అంధించడం మూలంగా మూడు షిఫ్టుల్లో పరిశ్రమలు ఉత్పత్తులు కొనసాగించంతో పాటు కార్మికులు సైతం ఓటీలు చేసుకునే పరిస్థితి ఏర్పడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు. దీంతో పాటు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగం, గృహాలకు సైతం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఇటీవల నియోజకవర్గంలో మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటు కోసం ప్రభుత్వం రూ.45 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. విద్యుత్‌శాఖ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి ఒక్క అధికారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవ సభ సందర్భంగా నిర్వహించిన ధూందాం కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరువు ఏఎంసీ చైర్మన్ విజయ్‌కుమార్, డిఎస్‌పి భీమ్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, ఎంపిపిలు సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, ప్రవీణ విజయభాస్కర్, జడ్పీటిసిలు సుప్రజా వెంకటేరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్లు పాండురంగారెడ్డి, రోజాబాల్‌రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, విద్యుత్‌శాఖ డీఈ రమేష్ చంద్ర, ఏడి దుర్గాప్రసాద్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకటేష్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

దూకుడు పెంచిన అందోల్ ఎమ్మెల్యే

ఓవర్ కాన్ఫిడేంట్‌లో అసమ్మతి వర్గీయులు

అధికార పార్టీలో ఎవరికి వారే

టేక్మాల్‌లో రాజుకుంటున్న రాజకీయ వేడి

టేక్మాల్, జూన్ 5 , ప్రభాతవార్త: టేక్మాల్ మండలంలో ఎప్పటికి పెత్తనం మాదే సాగాలని అ సంతృప్తి వర్గం ఓవర్ కాన్ఫిడేంట్‌లో అడుగులు వేస్తున్నారు అసంతృప్తివాదులు. ప్రభుత్వం, పార్టీ కార్యక్రమాలకు సైతం హజరు కాకుండా పార్టీ ఆదేశాల ధిక్కారం చేస్తూ ఎవరు చెప్పిన వినం అనే దోరణిలో ముందడుగు వేస్తున్నారు. కాగా అప్పట్లోనగ్రూపులను సద్దు మన్పిందుకుగాను ఓవర్గానికి జిల్లా కో అప్షన్, మరో వర్గానికి మండల పార్టీ బాద్యతను అప్పగించారు. అయిన కోఅప్షన్ సభ్యులు అడగకుండానే కోఅప్షన్ పదవీ ఇచ్చిన సంతృప్తి చెందక పోవడం ఏంటనీ అధిష్టానం ఆలోచిస్తూంది. పార్టీ ఆదేశాలను సైతం లేక్క చేయక పోవడంపై నియోజకవర్గ నాయకులు మండిపడుతున్నారు. జిల్లా కో అప్షన్ సభ్యులు జడ్పీ నిధులను సైతం గ్రామానికే వాడుకొని ఎమ్మెల్యేను కూడ పిలువకుండా ముందుకు సాగుతున్నరన్న విమర్శలు వస్తున్నాయి. కాగా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజక వర్గ నాయకులు భాద్యులు జైపాల్‌రెడ్డి, లింగగౌడ్ జైపాల్ నాయక్‌ల సారద్యంలో అ సంతృప్తులతో సమావేశం ఏర్పాటు చేసి బుజ్జగించిన వినక పోవడంపై అధిష్టానం సీనియస్‌గా ఉంది. ఈ ఇద్దరి కోసం ర్ష్ట్ర అధిష్టానం దిగి రావాలో ఎమో మరీ అంటూ పార్టీ నాయకులు కామోంట్లు చేసుకుంటు న్నారు. అసంతృప్తివాదులు...ఓవర్ కాన్ఫిడేంట్‌లో పార్టీ అదేశాల ధిక్కారం చేస్తూ ఎవరు చెప్పిన వినం అనే దోరణిలో ముందడుగు వేస్తున్నారని అంటున్నారు. ఇక తగ్గేదేలే అను కున్నదో మరీ అందోల్ ఎమ్మెల్యే బుజ్జగించిన వినక పోవడంతో పార్టీ కారు స్పీడు పెంచి రోజు పార్టీ కార్యక్రమాలల్లో బిజిగా ఉంటూనే క్రమ శిక్షణ చర్యలు చేపట్టే క్రమంలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ దూకుడు పెంచి టేక్మాల్ ఆత్మీయ సమ్మేళన సభలో పార్టీ ద్రోహులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్టీ పట్టితకు ప్రత్యేక మార్గాలు అన్వేసిస్తున్నట్లు తెలుస్తోంది.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జడ్జి సూరి కృష్ణ దృశ్యం

కోర్టు ఆవరణలో పర్యవరణ దినోత్సవం

జహీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ, న్యాయవాదులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సూరి కృష్ణ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామన్నారు. మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిఏ అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాలోమన్, ఉపాధ్యక్షులు మాణెన్న, న్యాయవాదులు, లీగల్ సర్వీస్, కోర్టు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

మొయినాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:

గర్భిణీలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని హైస్కూలు ప్రిన్సిపాల్ మొహర ఉన్నిసాబేగం, గ్రామ కార్యదర్శి సంధ్యారాణి అన్నారు. మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగరన అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ కవిత ఆధ్వర్యంలో రెండవ సామూహిక శ్రీమంతాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ తల్లిబిడ్డల సంరక్షణ గురించి వారికి వివరించారు. మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రతి రోజు తీసుకోవాలని అన్నారు. ఉడికించిన గుడ్డు, పాలు తాగాలని, అలా గే తాజా ఆకు కూరలు, కూరగాయలు తీసుకోవాలని వారు అన్నారు. నిండుగర్భిణీలు బరువైన పనులు చేయకూడదని, ప్రతి రోజు ఖచ్చితంగా విశ్రాంతి తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ కవిత, ఆయా రజిని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బయ్యన్నగూడలో రేషన్ షాపు ఏర్పాటు చేయండి

-శంకర్‌పల్లి పిఏసిఎస్ డైరక్టర్ రాజశేఖర్‌రెడ్డి

శంకర్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

శంకరపల్లి మండలం మహాలింగాపురం గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన బయన్నగూడలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని శంకర్ పల్లి పిఏసిఎస్ డైరక్టర్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బయన్నగూడ గ్రామం మహాలింగాపురం గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉందని అన్నారు. అక్కడ రేషన్ షాపు లేనందున మహాలింగాపురం వచ్చి రేషన్ తీసుకెతున్నారని అన్నారు. బయన్నగూడలో సుమారు 70 వరకు రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. మహిళలు, వృద్ధులు అక్కడకు వెళ్లి రేషన్ తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని అన్నారు. బయ్యన్న గూడలో రేషన్ షాపు ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని శంకర్‌పల్లి తహసీల్దార్‌ను ఆయన కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

శంకర్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మండ లంలోని మోకిలలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌ను రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ జోక్యం తగ్గించి పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని అన్నారు. పోలీసులు అమలు చేస్తున్న కొన్ని విధానాల వల్ల క్రైం రేటు తగ్గిందని అన్నారు. దేశంలోనేహైదరాబాద్ నగరం సురక్షితంగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోకి జనవాడ, మిర్జాగూడ, సేరిగూడ, కొండకల్, మోకిల, మోకిలా తాండా, కాకర్ల గుట్ట తండా, పిల్లి గుండ్ల, దొంతంపల్లి, మహారాజ్ పేట్, గోపాలపురం పంచాయతీ వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సాధన రష్మీ పెరుమాళ్, అసిస్టెంట్ కమిషనర్ రమణగౌడ్, నార్సింగ్ సిఐ వి.శివకు మార్, ఎస్‌హెచ్ఓ నర్సింగ్, సంజయ్‌కుమార్, శంకర్‌పల్లి ఎస్ఐ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూయార్క్‌లో రేవంత్‌రెడ్డిని కలిసిన సురేందర్‌రెడ్డి

షాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :

రాహుల్‌గాంధీ అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి న్యూ యార్క్‌లో కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అమెరికా లో కొనసాగుతున్న రాహుల్‌గాంధీ పర్యటనకు ప్రవాస భారతీయులు, తెలుగువారి నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. తెలంగాణలో రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ప్రధానోపాధ్యాయులకు గ్రామపంచాయతీ సన్మానం

తలకొండపల్లి జూన్5,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలోని హైస్కూ ల్ ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యార్థుల పట్ల శ్రద్ధ వహిస్తూ విద్యార్థులు మంచి మార్గులు సాధించే విధంగా సహకారించిన ప్రధానోపాధ్యాయులను గ్రామపంచాయతీలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,ఉప సర్పంచ్ బాల స్వామి,రేణురెడ్డి,మండల కృష్ణయ్య, స్కూల్ చైర్మన్ గుండ్రాతి జంగయ్య, రాజేందర్,నరసింహ,పవన్ వాల్మీలి ,మంద మల్లేష్,పాఠశాల ఉపాధ్యా య బృందం,తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ పుణ్యక్షేత్రంలో గౌడ వసతి గృహ నిర్మాణానికి మాజీ హోంమంత్రి భారీ విరాళం

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5, (ప్రభాతవార్త) :

తెలంగాణలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ పరిసర ప్రాంగణంలో శ్రీ రాజరాజేశ్వర గౌడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గౌడ వసతి గృహం నిర్మాణానికి మాజీ హోం మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ దంపతులు, ఆయన కుమారుడు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ దంపతులు రూ.10 లక్షలు విరా ళాన్ని తమ దేవేంద్ర ఫౌండేషన్ ద్వారా అందించారు. సోమవారం తుక్కు గూడలోని తన నివాసంలో కలిసి మాజీ లోక్ సభ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ ప్రేమ్‌దాస్ గౌడ్, హరిచరణ్‌గౌడ్ తదితరులతో సమావేశమైన దేవేందర్‌గౌడ్ గౌడ వసతి గృహం నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. దేవాలయాన్ని దర్శించే భక్తులకు ఈ వసతి గృహం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

నమో అమృతపానానికి చక్కటి స్పందన

నందిగామ జూన్5,ప్రభాతవార్త :

నమో అమృతపానం కార్యక్రమం ద్వార జనం దహార్తి తీరుస్తూ దయామ యుడుగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తమదైన శైలిలో ప్రశంసలందుకుంటున్నారు.ప్రధానినన నరేంద్రమోడి ,ఐక్యరాజ్య సమితి ప్రకటించిన చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రాగి అంబలి ద్వా రా పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రజల దహార్తిని తీరుస్తున్నారు. గ్రీష్మ తాపంతో విలవిలలాడుతున్న జనానికి అంబలి ద్వారా మానసిక ఉపశ మనం కల్గిస్తున్నారు.నందిగామ మండల కేంద్రంతో పాటు ఊరూర ప్రత్యేక వాహనం ద్వారా డోర్ డెలివరి చేస్తూ సేవలందిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.మండుతున్న ఎండలకు అంబలి ద్వా రా గొంతు తడుపుకొని స్వేద తీర్చుకుంటున్నామని ఎ తల్లి కన్న బిడ్డఓ నీకడుపు సల్లగుండ అని జనం దీవిస్తున్నారు.గొంతు తడుపుదామన్న గుక్కెడు మంచినీళ్లు దోరకని జనానికి అంబలిని పంపిణీ చేస్తూ ఉప శమనాన్ని కల్గిస్తున్న మానవతా మూర్తిగా కొలుస్తున్నారు.

దేవాలయ స్లాబ్ నిర్మాణానికి హామీ

తలకొండపల్లి జూన్5,ప్రభాతవార్త :

ఆంజనేయ స్వామి దేవాలయ భజన భక్తబృందం వారి కోరిక మేరకు సోమవారం వెల్జాల్ గ్రామంలోని బిసి కాలనీలో ఆంజనేయస్వామి దేవాల యాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శిం చారు.దేవాలయ భజన భక్తులతో చర్చించి భక్తుల కోరిక మేరకు ఆంజనే య స్వామి దేవాలయం నిర్మాణంలో భాగంగా స్లాప్ వేయిస్తానని భక్తుల కు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి బిసి కాలనీకి చెందిన ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

హనుమాన్ గుడి నిర్మాణ పనులు ప్రారంభం

మండల పరిధిలోని గౌరిపల్లి గ్రామ పంచాయతీలోని గౌరిపల్లి తండాలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో 1లక్ష 20 వేల రూపాయలతో నిర్మిస్తున్న హనుమాన్ గుడి మండపం నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ ఎక్సిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్ర సాద్ రెడ్డి పూజ చేసి పనులు